నేటి దినపత్రిక
# సూర్య


కర్నూలు | నంద్యాల
శనివారం | 28 అక్టోబర్ 2023 పేజీలు 8

రాజకీయ పార్టీలకు అతీతంగా

## ముందుకు తీసుకెళ్లాలి


నియామక పత్రాలు అందజేస్తున్న టీజీ వెంకటేష్

- ఆర్యవైశ్య మహాసభకు వందేళ్ల చరిత్ర ఉంది
- ఆర్యవైశ్య మహాసభ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** దేశంలో ఏ సంస్థకు లేని విధంగా వందేళ్ల చరిత్ర ఉన్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలను మిగతా 2లో

చంద్రగ్రహణం కారణంగా

## నేడు శ్రీశైల ఆలయం మూసివేత

- మధ్యాహ్నం 3.30 గంటల వరకే భక్తులకు సర్వదర్శనం
- 29న ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 7 గంటల నుండి దర్శనాలు, అర్జిత అభిషేకాలకు అనుమతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** పాక్షిక చంద్రగ్రహణం కారణంగా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి మరుసటి రోజు 29 ఆదివారం ఉదయం 5 గంటల వరకు శ్రీశైల ఆలయ ద్వారాలను మూసివేయడం జరుగుతుంది. 29వ తేది ఉదయం 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ఆలయశుద్ధి, మిగతా 2లో

గొరవయ్యల ఢమరుకల నాదంకు

మారుమ్రోగిన

## దేవరగట్టు

- రెండు జటికల ఇనుప గొలుసును తెంచిన గొరవయ్య గాదిలింగ
- ఉత్సవానికి హాజరైన అశేష భక్తజనం
- ట్రాఫిక్ అంతరాయం... అధ్వాన్నంగా రోడ్లు, దుమ్ము, ధూళిలో ప్రయాణం
- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డ భక్తులు
- మాళమల్లేశ్వరస్వామిని దర్శించుకున్న శశికళ


స్వామి వారి విగ్రహమూర్తులకు ఆకులు అలంకరించిన దృశ్యం


చాటిలతో కొట్టుకుంటున్న గొరవయ్య

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** గొరవయ్యల డమరుకల నాదంతో దేవరగట్టు కొండ ప్రాంతం మారుమ్రోగింది. హొళగుంద మండలం దేవరగట్టు ఉత్సవాల భాగంగా శుక్రవారం వందలాది మంది గొరవయ్యలు గట్టు కింద ఉన్న సింహాసన కట్ట వద్దకు చేరుకుని చేతిలో డమరుకం,నోటిలో పిల్లనగ్రోవిని ఊదుతూ చేసిన నృత్యా ప్రదర్శనలు హోరేత్తాయి. భక్తులను ఎంతో గానూ ఆకట్టుకున్నాయి. చాటిలతో కాళ్ళకు కొట్టుకోవడం,దేవుని పేరుతో ఖడ్గం చెప్పడం,పాలు పేరుగు కలిపి భక్తులకు పంచడం,గొరవయ్యలకు భక్తులు మిఠాయిలను తినిపించడం కార్యాక్రమాలు ఎంతో గానూ ఆలరించాయి. హాలహర్వి మండలం బల్లూరు గ్రామానికి చెందిన గొరవయ్య గాదిలింగ సింహాసన కట్టకు కట్టిన ఇనుప గొలుసును రెండు జటికలకు తెంచి భక్తులను ఆశ్చర్య పరిచాడు. ఆదేవిధంగా కోలాటాలు, దేవదాసీల క్రిడో త్సవం, వసంతోత్సవం, కంకణ విసర్జన కార్యాక్రమాలు విశేషంగా జరిగాయి. కార్యాక్రమాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో మిగతా 2లో


ఇనుప గొలుసును తెంచుతున్న గొరవయ్య గాదిలింగ

## దళిత రైతు కడుపు కోత


ధ్వంసమైన మిరప పంట

- మిరప పంటను ధ్వంసం చేసిన దుండగులు
- రెండెకరాల మిరప పంట నష్టం
- లక్షల్లో పంట నష్టం
- కన్నీరు మున్నీరైన రైతు

వార్త 2లో

జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను

## త్వరితగతిన పరిష్కరించాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను త్వరిత గతిన నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మిగతా 6లో





సూర్య





గౌరవయ్యలకు మిఠాయిలను తినిపిస్తున్న భక్తురాలు

### గౌరవయ్యాల ఢమరుకల నాదంకు

# మారుమ్రోగిన దేవరగట్టు

(మొదటిపేజీ తరువాయి)

హజరైయ్యారు. గట్టుపై ఎక్కి దేవాలయంలో మాళ మల్లేశ్వరస్వామికి పూజలు చెయించి దర్శించుకున్నారు. సింహాసన కట్ట వద్ద ఉన్న స్వామి వారి విగ్రహా మూర్తులకు ఆకుల ఆలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులతో కొండ ప్రాంతం కిక్కరించింది. ఉత్సవాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలూరు సిఐ వెంకటేశ్వరులు, ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది బందోబస్తును నిర్వహించారు

**మాళమల్లేశ్వరస్వామిని బళ్ళారి శశికళ దర్శించుకున్నారు**

దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి వార్లను కర్ణాటక బళ్ళారి ఉప మేయర్, కురువ సంఘం నాయకురాలు శశికళ కృష్ణమోహన్, టీడీపీ తాలూకా మాజీ ఇన్చార్జీ వీరభద్రగౌడ దర్శించుకున్నారు. ఈ సందర్బంగా శశికళ విలేకరులతో మాట్లాడారు. దేవరగట్టు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కావడం విశేషమన్నారు. ఈ సారీ కరువు కాటకాలకు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మాళమల్లేశ్వరస్వామి కరుణించి సకాలంగా వర్షాలు కురిపించి రైతన్నలను ఆదుకోవాలని దేవున్ని ప్రార్థించారు. ఆనంతరం ఆమేకు కురువ సంఘం నాయకులు శాలువను కప్పి పూలమాలలను వేసి సత్కరిమచి మాళమలేశ్వరస్వామి చిత్ర పటాన్ని అందించారు. ఈ కార్యాక్రమంలో కురువ సంఘం నాయకులు ముద్దట మాగి గర్జప్ప, రవిస్వామి, రంగ స్వామి, మఠం మహేశ్, తిక్కన్న పాల్గోన్నారు.



కొండను ఎక్కుతున్న భక్తులు



ట్రాఫిక్ అంతరాయం దృశ్యం

**దేవరగట్టులో జాతర సందడి**

దేవరగట్టు ఉత్సవాలను తిలకించడానికి వచ్చిన భక్తులు జాతరలో కుంకుమ, బండారు, తినుబండారాలను, పిల్లలకు ఆట వస్తువులు కొనుగోలు చేయడంతో జాతర సందడి నెలకొంది. భక్తులతో కిక్కరించింది.

**ఆధ్వాన్నంగా రోడ్లు..**

**దుమ్ము దూళిలో ప్రయాణం,ట్రాఫిక్ అంతరాయంః**

దేవరగట్టుకు వెళ్ళడానికి రోడ్లు ఆధ్వానంగా మారాయి.ఇటు బిళేహళ్ క్రాస్ నుండి, ఆటు కొత్తపేట రోడ్డు మార్గలు దుమ్ము దూళిలో భక్తులు ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది.రోడ్లు దుమ్ము దూళిలల్లో కమ్ముకున్నాయి. ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కోన్నారు. ఆదేవిధంగా దేవరగట్టు ఉత్సవానికి బస్సులు సౌకర్యాలు లేవు. ప్రవేట్ వాహనాలు తిరగడంతో భక్తులతో వాహన చోధకులు చార్జీలు భలేగా దండుకున్నారు. ఒక్కసారీగా వాహనాల సంఖ్య పెరగి అడ్డదిడ్డంగా వాహనాలు నిలబడడంతో దేవరగట్టులో తిప్రంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ట్రాఫిక్ను నివారించే వారు కరువు అయ్యారు.



విలేకరులతో మాట్లాడుతున్న శశికళ



ఉత్సవానికి హాజరైన భక్తజనం

**భక్తులకు సౌకర్యాలు కరువుః**

దేవరగట్టు ఉత్సవానికి వచ్చిన భక్తులకు సౌకర్యాలు కరువు అయ్యాయి. భక్తులకు మెరుగ్గైనా సౌకర్యాలను కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించినా అంతంతా మాత్రను సౌకర్యాలు కల్పించి చేతులు దులుపుకున్నారు. వచ్చిన భక్తులకు విశ్రాంతి భవనాలు, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడ్డారు. దేశ వ్యాప్తంగా పేరు పోందిన దేవరగట్టు క్షేత్రం అభివృద్ధి లేకపోవడంతో విమర్శలు వినబడుతున్నాయి. కేవలం కర్రల ఉత్సవంపై దృష్టి పెట్టి మిగిలిన కార్యాక్రమాలపై దృష్టి సారించడంలేదని భక్తులు విమర్శిస్తున్నారు.

### చంద్రగ్రహణం కారణంగా

# నేడు శ్రీశైల ఆలయం మూసివేత

(మొదటిపేజీ తరువాయి)

సంప్రోక్షణ,ప్రాతఃకాల పూజల తదుపరి ఉదయం 7 గంటల నుండి దర్శనాలు,ఆర్జిత అభిషేకాలు, ఇతర ఆర్జితసేవలకు భక్తులను అనుమతించనున్నారు.కాగా చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 3.30 గంటల వరకు మాత్రమే భక్తులకు సర్వదర్శనం కల్పించబడుతుంది.అదేవిధంగా మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే గర్భాలయ ఆర్జిత అభిషేకాలునిర్వహించబడుతాయనీ,ఆ రోజున సామూహిక అభిషేకాలు ఉదయం, స్వామివారి స్పర్శదర్శనానికి రూ.500 టికెట్ ఉదయం మాత్రమే అవకాశం కల్పించబడింది ఈవో పెద్దిరాజు తెలిపారు.మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించబడే సామూహిక అభిషేకాలు, స్పర్శదర్శనం నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. గ్రహణం రోజున మధ్యాహ్నం 3.30 గంటల నుండి మంగళ వాయిద్యాలు,సుసాంధ్యం, సాయంకాల పూజలు,మహా మంగళ హారతులు అనంతరం 5గంటలకు ఆలయద్వారాలు మూసివేయడం జరుగుతుందన్నారు. గ్రహణం రోజున శ్రీస్వామివార్ల నిత్యకల్యాణం కూడా నిలుపుదల చేయడం జరిగిందిని,ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయ ద్వారాలు,సాక్షిగణపతి, హఠకేశ్వరం-పాలధార పంచధార,శిఖరేశ్వరం మొదలైన ఉపాలయాల ద్వారాలు కూడా సాయంత్రం 5 గంటల నుండి మూసి వేయనున్నట్లు పేర్కొన్నారు.

**మధ్యాహ్నం వరకే అన్నప్రసాద వితరణ**

గ్రహణం కారణంగా ఈనెల 28న భక్తులకు అన్నప్రసాద వితరణ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని, రాత్రి అల్పాహార వితరణ కూడా  నిలుపుదల చేస్తున్నట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు.

# దళిత రైతు కడుపుకోత



విలేకర్ల ముందు వాపోతున్న రైతు కుటుంబం

**కోసిగి, మేజర్న్యూస్:** రైతు భూతల్లిని నమ్ముకుని తనకున్న రెండెకరాల పొలంలో ఎంతో ఆశతో మిరప పంటను వేసుకున్న రైతు ఆశలు ఆవిరై కడుపుకోత మిగిల్చిన సంఘటన కోసిగి మండలంలో చోటుచేసుకుంది. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తమ సాగుచేసిన రెండెకరాల మిరప పంటను ధ్వంసం చేయడం జరిగిందని కోసిగి గ్రామానికి చెందిన గడ్డ ఈరన్న, చాముండేశ్వరి అనే దంపతులు తమకున్న రెండెకరాల పొలంలో దాదాపుగా 5లక్షల రూపాయల పెట్టుబడితో మిరప పంటను దుద్ది గ్రామ సమీపంలో ఉన్న ఎండపల్లి పొలాల్లో సాగుచేసుకోవడం జరిగిందన్నారు. పగలనక, రాత్రనక రోడ్డుపై పండ్ల వ్యాపారం చేసుకొని మిరప పంటను సాగుచేసుకోవడం జరిగింది. అయితే గురువారం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మిరిప పంటను పూర్తిగా ధ్వంసం చేయడంతో ఆ రైతు కుటుంబం కన్నీరు మున్నీరైంది. మేమేమి పాపం చేశాము, మాపైనే ఎందుకు ఈ కక్ష.. మా ఆశలు నిరాశలైయ్యాయని బోరున విలపించారు. రెండెకరాల పొలం సాగుచేసుకుంటూ పండ్ల వ్యాపారం చేస్తూ ఇద్దరి పిల్లలను చదివిస్తూ అష్టకష్టాలుపడి పండించిన పంట తమ కళ్ళముందే నాశనం కావడంతో ఆ రైతు బాధ వర్ణాతీతంగా చెప్పవచ్చు. శుక్రవారం ఉదయం పంటకు నీళ్ళు పెట్టడానికి వెళ్ళితే ధ్వంసమైన పంటను చూసి రైతులు గుండెలు బాధుకున్నారు. దాదాపుగా 5లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. దీనితో కోసిగి పోలీస్స్టేషన్లో ఫిర్యాదుచేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

### రాజకీయ పార్టీలకు అతీతంగా

# ముందుకు తీసుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆర్యవైశ్య మహాసభ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సూచించారు. కర్నూలు నగరంలోని తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గానికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభకు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ మహాసభకు దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య అధ్యక్షుడిగా ఉంది సంస్థ గౌరవాన్ని మరింత పెంచే విధంగా ముందుకు తీసుకెళ్లారన్నారు. ఆర్యవైశ్య మహాసభ సేవా ధృక్పథంతో తన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఇందులో భాగంగానే సంస్థకు సంబంధించిన వసతి గృహాల్లో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారికి కూడా అవకాశం కల్పించిందన్నారు. అన్ని కులాలతో మమేకమై ఆర్యవైశ్య మహాసభ పనిచేస్తుందన్నారు. ఆర్యవైశ్య మహాసభకు వచ్చినప్పుడు ఆర్యవైశ్య సామాజిక వర్గ అభివృద్ధి కోసమే పాటుపడాలని, అందులో రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ గౌరవానిన పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించి ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు చిన్న రామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, కోశాధికారి శ్రీను, ఉపాధ్యక్షులు విట్టా రమేష్, చీమకుర్తి బద్రినాథ్, ఈసీ మెంబర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయంలో పౌర్ణమి వేడుకలు

**– పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**ఓర్వకల్లు, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన ఓర్వకల్లులో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి దేవాలయంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నెల 14వతేదీ నుంచి 27వతేదీ వరకు భక్తిశ్రద్ధలతో దాతల సహకారంతో కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యేకు జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీటసనీ, సర్పంచ్, వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ ఘనంగా



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి జ్యోతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషమన్నారు.

# ఐఐఐటీడీఎం 5జీ యూస్ కేసు ప్రయోగశాలను ప్రారంభించిన ప్రధాని

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-202ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ట్రిపుల్ ఐటీడీఎం కర్నూలు ఈ 5జీ ల్యాబ్స్‌ను దేశ ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఆత్మనిర్భర భారత్, మేకిన్ ఇండియా, డిజిటల్ కార్యక్రమంలో భాగగా విద్యార్థులలో 5జీ టెక్నాజీలతో నైపుణ్యతను పెంపొందించడానికి, స్టార్ట్ అప్ కమ్యూనిటీలకు అవసరమైన  సేవలు అందించడానికి, భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వక శాఖ దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలలో 5జీల్యాబ్స్‌ను ఏర్పాటు చేసింది. యూనియన్ బడ్జెట్ 2023-24లో ప్రకటించని విధంగా 5జీయూస్ కేస్ ప్రయోగశాలల స్థాపన కోసం భారతదేశంలోని 100విద్యాసంస్థల్లో ట్రిపుల్‌ఐటీడీఎం కర్నూలు ఒకటిగా ఎంపిక చేయబడింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ 2జీ, 3జీ, 4జీల టెక్నాలజీ కోసం భారతదేశం విదేశాల మీద ఆధారపడిందఅన్నారు. కానీ 5జీటెక్నాలసీ స్వతహాగా అభివృద్ధి చేసుకొని, దాని విస్తరణాభివృద్ధిలో ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు. మేకిన్ ఇండియన్ ద్వారా భారతదేశం మొబైల్‌ను తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి పెరిగిందన్నారు. దేశంలోనే ఇతర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు అయినా ఐఐటీ కాన్పూర్, ఐఐటీ రూర్కీలతోపాటు ట్రిపుల్‌ఐటీడీఎం కర్నూలు ఈ 5జీ ప్రయోగశాలను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీడీఎం కర్నూలు డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రవితేజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వర్చువల్ విధానంలో మాట్లాడుతున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ



హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

# నాటుసారా తయారు చేస్తే తాటా తీస్తా – సిఐ నాగభూషణ్

**– 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**



బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారి, విక్రయం, రవాణ చేయడం చట్టరీత్య నేరమని, చట్టాన్ని ఉల్లంఘించి నాటుసారా తయారు చేస్తే తాటా తీస్తానని సిఐ నాగభూషణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో డిఎస్పీ ఆదేశాల మేరకు నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారికి సిద్దంగా ఉన్న బట్టిని గుర్తించి బట్టితో పాటు అక్కడున్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. అలాగే మరో ప్రాంతంలో రెండు డ్రమ్ముల్లో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి నిందితులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని అన్నారు. సారా తయారి, విక్రయించడం, రవాణ చేయడం చట్టరీత్య నేరమని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సారా వల్ల అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, సారా తయారిని జీవనోపాధిగా ఎంచుకోకుండా సమాజంలో గౌరవంగా ఉండేలా పనులు చేసుకోవాలని సూచించారు. పోలీసులకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సారా రహిత గ్రామాలుగా మార్చేందుకు సహకరించాలని కోరారు.సెబ్‌సిఐజి.నాయుడు,ఎస్ఐ కృష్ణమూర్తి , సెబ్, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** ఆళ్లగడ్డలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు ఆల్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ డి.ఎస్.పి వెంకటరామయ్య ఆద్వర్యంలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో కొలిమిగుండ్ల మండల పోలీసు స్టేషన్ నుండి ఎస్.ఐ రమేష్ రెడ్డి మరియు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఉత్సాహంతో కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల యువకులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు మరియు జ్యూస్‌లను అందించడం జరిగింది. అనంతరం ఎస్.ఐ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కుల మత భేదాలు లేకుండా కుటుంబాలను వదిలేసి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల ప్రాణాలు కాపాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజల రక్షణ కోసం ఎన్నో సేవలు అందించి వారి ప్రాణాలు సైతం పణంగా పెట్టి అమరులైన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేమని ఆయన కొనియాడారు.



రక్తదానం చేసి సర్టిఫికేట్‌ను అందుకుంటున్న ఎస్.ఐ రమేష్ రెడ్డి

# వినాయక విగ్రహం విరాళం



దాత దండగుల యల్ల పుల్లయ్యను అభినందిస్తున్న నిర్వహకులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి కూడలిలో ఏర్పాటు చేస్తున్న 51 అడుగుల శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహం వద్ద ఏర్పాటు చేయదలచిన వినాయక విగ్రహాన్ని విరాళంగా ఇచ్చేందుకు పట్టణానికి చెందిన దండగల వడ్డె యల్ల పుల్లయ్య మందుకు వచ్చారు. ఈ మేరకు శుక్రవారం అక్కడ స్థలాన్ని పరిశీలించి ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ బొమ్మిరెడ్డిపల్లె భీమలింగేశ్వరస్వామి ఆలయ అర్చకుడు కిరణ్‌స్వామి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు రూ.5వేల నుండి లక్ష వరకు ఖర్చు భరించేందుకు దాత దండగల యల్ల పుల్లయ్య ముందుకు వచ్చినందుకు వారిని విగ్రహ నిర్వహకులు, భక్తులు అభినందించారు. ఈ సందర్భంగా దాత యల్ల పుల్లయ్య మాట్లాడుతూ మా తల్లిదండ్రులు దండగల వడ్డె ఎల్లమ్మ, దండగల వడ్డె సుబ్బన్నల పేరు మీదుగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తనకు అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి ఆలయ కమిటీ కార్యదర్శి చిరంజీవి, పోలీసు రామలక్ష్మన్, తమ్మిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధి పై రాజకీయం తగదు

**టిడిపి 2వ వార్డు సభ్యురాలు నడిగడ్డ హారిక**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాజకీయాలను అడ్డంపెట్టుకొని తెలుగు దేశం పార్టీ గెలిచిన వార్డులపై అభివృద్ది చేయకుండా రాజకీయం చేస్తూ, వార్డులోని ప్రజలను ఇబ్బందులకుగురిచేయడం దారుణమని ప్యాపిలి పట్టణ టిడిపి 2వ వార్డు సభ్యురాలు నడిగడ్డ హారిక అన్నారు. శుక్రవారం ఆమె మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ప్యాపిలి పట్టణంలోని 2వ వార్డుకు ఎన్నికలు జరిగాయని, ఈ ఎన్నికలలో వార్డు ప్రజలు టిడిపికి పట్టం కట్టారని, అయితే ఆనాటి నుండి నేటి వరకు వార్డు అభివృద్ధికి ఏమాత్రం సహకరించకపోవడం దారుణమన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం, ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారే తప్పా, కిందిస్థాయి అధికార పార్టీ నాయకులు మాత్రం టిడిపి గెలిచిన వార్డులో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. 2వ వార్డు నందు సుమారు నెల రోజులు కావస్తున్న చేతిపంపు బోరును మరమ్మతులు చేయాలని ఈఓ చెప్పినా ఇప్పటివరకు చేతిపంపు బోరును మరమ్మత్తు చేసిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా నెల రోజులకోసారి డ్రైనేజి కాల్వలను శుభ్రం చేయడంతో డ్రైనేజి కాల్వలలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని, ఇంతవరకు వార్డు నందు బ్లీచింగ్ పౌడర్‌ను కూడా చల్లిన దాఖలాలు లేవన్నారు. గత టిడిపి హయాంలో వార్డు నందు చేసిన అభివృద్ది తప్పా, అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఈనాటికి ఎటువంటి అభివృద్ది చేయకపోవడం దారుణమన్నారు. కేవలం ప్రజలు టిడిపికి పట్టం కట్టి, 2వ వార్డు నందు తెలుగు దేశం పార్టీ అభ్యర్థినీ గెలిపించినందుకు అధికార పార్టీ నాయకులు వార్డు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజల సమస్యలను గుర్తుంచుకొని, వారు ఎదుర్కుంటున్న ఇబ్బందులను తెలుసుకొని వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని, లేనిపక్షంలో టిడిపి తరపున ప్రజలను ఐక్యం చేసి ప్యాపిలి గ్రామపంచాయితీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామన్నారు.



నడిగడ్డ హారిక

# ఈ పంట నమోదు తప్పనిసరి

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :**

ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరి గా చేయించుకోవాలని మండల వ్యవ సాయ అధికారి రంగనేతాజీ పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దవంగలి గ్రామంలో సర్పంచ్ బంగారు షరీఫ్ గారి ఆధ్యర్యం లో ఖరీఫ్ 2023 సం. పంట కాలానికి సంబంధించిన ఈ పంట నమోదు గురించి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఏఓ మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తమ వివరాలను సరిచూసుకుని ఏవైన తప్పులు ఉన్నచో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో తెలియపరచాలని కోరారు. రైతులు తమ పంట నమోదు వివరాలలో తప్పులు ఉన్నచో ఈ నెల 26 నుండి 28 తేది వరకు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో అర్జి ఇచ్చి సరిచేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కనుక ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్న కారణంచేత రైతులు పంటలను బెట్ట పరిస్థితుల నుండి కాపాడుకోవడానికి సాళ్ళ మధ్య గుంటకతో దున్నడం వలన పొర ఏర్పడి భూమిలో ఉన్న కొద్దిపాటి తేమ ఆవిరి కాకుండా నిలువరించవచ్చన్నారు. అదే విధంగా 13-0-45 నీటిలో కరిగే ఎరువును 10 గ్రా./లీ పిచికారి చేసుకున్నట్లయితే కొంత వరకు తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో విఏఏ,రైతులు పాల్గొన్నారు.




# బైకును ఢీకొన్న ఐచర్ వాహనం

**సంఘటనలో సచివాలయ ఉద్యోగికి తీవ్ర రక్త గాయాలు**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి బొమ్మిరెడ్డిపల్లి, మల్లేపల్లి గ్రామాల సరిహద్దు ప్రాంతంలో ఐచర్ వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి బైకుతో ఢీ కొని తీవ్ర రక్త గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండల పరిధిలోని గోవర్ధనగిరి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చిన్నరాజు విధులు నిర్వహించుకొని స్వగ్రామమైన ఉలిందకొండ గ్రామానికి వెళుతుండగా ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానికుల సమాచారం. విషయం తెలుసుకున్న హైవే పెట్రోలింగ్ పోలీసులు వీరాంజి, హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని చిన్న రాజుకు నోటి నుండి చెవుల నుండి తీవ్ర రక్తం వస్తుండడంతో అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది పైలెట్ యూనిస్ భాష అంబులెన్స్ ద్వారా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఫర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ దాడులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై దాడులు నిర్వహించారు. కోడుమూరు పట్టణంలోని శ్రీ లక్ష్మివెంకటేశ్వర ఎరువు దుకాణంపై దాడి అనుమతి లేని ప్రదేశాల్లో అమ్ముతున్న రూ.13,35,240 విలువ గల వివిధ కంపెనీలకు చెందిన క్రిమి సంహారక మందులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ షాపుపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ వ్యవసాయాధికారి రూఫస్‌రొనాల్డో, తహసీల్దార్ నారాయణ, ఇన్‌స్పెక్టర్ నాగరాజుయాదవ్, రామక్రిష్ణ, ఎస్ఐ హనుమంతయ్య, సంబంధిత వ్యవసాయాధికారులు శ్రీకృష్ణ, రవిప్రకాష్ పాల్గొన్నారు.

# వరలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు ముద్దాయి రామకృష్ణ అరెస్టు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని సీపీనగర్ కాలనీలో మంగళవారం రాత్రి సమయంలో కొడుకును చంపిన తండ్రి అనే సంఘటన ప్రజలకు తెలిసిన విషయమే. వివరాల్లోకి వెళితే మృతుని తల్లి వరలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుని తండ్రి రామకృష్ణను వెలుగోడు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పట్టణంలోని ఎస్‌యన్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ వెంకట ప్రసాద్ తెలిపారు. అయితే ముద్దాయి హత్యచేసిన వెంటనే పోలీసు కస్టడీకి పోయినట్లుగా పట్టణంలోని ప్రజలు, మేధావులు పలు రకాలుగా విమర్శలు గుప్పిస్తున్నారు.

# మధుమేహ రోగులకు ఈ- డాక్టర్ రెడ్డిస్ కామర్స్ వెబ్ సైట్

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ డైరెక్ట్–టూ–కన్జుమర్ (డీ2సీ) ఈ కామర్స్ వెబ్ సైట్‌ను ప్రారంభించిందని ఆ కంపెనీ మార్కెట్స్ (ఇండియా ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎంవి. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహ రోగుల కోసం అనుబంధ కంపెనీ స్వాస్ వెల్ నెస్ లిమిటెడ్ 'www.celev-ida well-ness.com' పేరుతో (డీ2సీ) వెబ్ సైట్ ను ప్రారంభిం చిందని పేర్కొన్నారు. టైపు 2 మధుమేహ రోగులకు వన్ – స్టాఫ్ సొల్యూషన్ గా ఇది పనిచేస్తుంది. ఈ వెబ్ సైట్ లో వారికి అవసరమైన సెలివిడా శ్రేణి ఉత్పత్తులతో పాటుగా థర్డ్ పార్టీకి చెందిన బ్రాండ్ లు కూడా లభిస్తాయని తెలిపారు. అన్ని విధాల పరీక్షించిన తర్వాతనే ఈ వెబ్ సైట్ లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేసి నట్లు స్పష్టం చేశారు. ఇందులో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18 వేల పిన్ కోడ్ ప్రాంతాల్లో ఉత్పత్తులను డెలి వరీ చేయనున్నట్లు వెల్లడించారు. వెబ్ సైట్ ద్వారా టైప్ 2 ఫ్రీ డయాబెటిక్ రోగులకు భోజనం, పర్సనల్ డైటరీ, ఆరోగ్య సమాచారం తదితర సేవలను అందిస్తారని ఎవి.రమణ వివరించారు.

# చట్టానికి అందరూ సమానమే..!

**అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే సహించను**

**వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి**



వెల్దుర్తి సిఐగా ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** చిన్న, పెద్ద, ఉన్నోళ్లు, లేనోళ్ళు అనే తేడాలు చట్టానికి లేవని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఎవ్వరికి అన్యాయం జరిగినా న్యాయం అందించడమే పోలీసుశాఖ కర్తవ్యమని వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.సురేష్ కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన హైదరాబాద్ ఇంటిజెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల్లో ఎక్కడైనా, ఎవ్వరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున రెండు మండలాలలోని ప్రజల శాంతిభద్రతలకు ఎవ్వరైనా విఘాతం కలిగిస్తే వారి తాటతీస్తానని, మట్కా, పేకాట, నాటుసారా, బెల్టుషాపులు, అక్రమ మద్యం వంటి తదితర కార్యకలాపాలకు ఎవ్వరైన పూనుకుంటే వారికి పోలీసుట్రీట్‌మెంట్ ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. అంతకుముందు వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో సిఐ ఎం.సురేష్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

సూర్య

శనివారం 28 | అక్టోబరు 2023

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం

**రక్తదానం చేసిన 140 మంది**



ధృవీకరణ పత్రం అందజేస్తున్న డిఎస్పి వెంకటరామయ్య

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలసందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ అర్బన్ సీఐ రమేష్ బాబు పర్యవేక్షణలో ఆళ్లగడ్డలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో.శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో రెడ్ క్రాస్ సంస్థ నంద్యాలకు చెందిన డా.శ్రీనివాస రెడ్డి, ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన డా.శబరిష్ ఆధ్వర్యంలో శిబిరంలో 140 మంది రక్తదానం చేశారు. అందులో 90 యూనిట్ల రక్తంను కర్నూల్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి, 50 యూనిట్ల రక్తాన్ని ఆళ్లగడ్డ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అందజేశారు. ఆళ్లగడ్డ అర్బన్ సీఐ రమేష్ బాబు, రూరల్ సీఐ హనుమంత్ నాయక్,శిరువెళ్ల సిఐ వంశీధర్, పోలీసుసిబ్బంది మురళి, మదార్ వలి, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పని చేస్తున్నటు వంటి సిబ్బందితో పాటు ప్రజలు రక్తదానం చేశారు. శిబిరంలో రక్తదానం చేసిన వారికి కర్నూల్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిఎస్పి వెంకటరామయ్య ధృవీకరణ పత్రాలు అందజేశారు. రక్తదాతలను డిఎస్పి వెంకటరామయ్య ఆళ్లగడ్డ అర్బన్ సీఐ రమేష్ బాబు, రూరల్ సీఐ హనుమంత నాయక్ , అర్బన్ ఎస్సై వెంకట్ రెడ్డిలు అభినందించారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకం: టీజీ భరత్



చీరలు అందజేస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** సమాజంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని బుధవారపేటలో మాజీ కార్పొరేటర్ పామన్న పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా టీజీ భరత్ పాల్గొని పారిశుధ్య కార్మికులకు చీరలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే విభాగాల్లో అతికష్టమైనది శానిటేషన్ విభాగమన్నారు. పారిశుధ్య కార్మికులు వాడవాడను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు కష్టపడతారన్నారు. తమ ప్రభుత్వం వస్తే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాలు కాపాడేందుకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన కిట్లను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు టీజీవీ కుటుంబం స్థానికంగా ఉన్న ఆలయంకు విరాళం ఇచ్చిన విషయాన్ని టీజీ భరత్‌కు గుర్తు చేశారు. అంతకుముందు సుంకులాపరమేశ్వరి ఆలయంలో టీజీ భరత్ పూజలు నిర్వహించారు. నేతలు జేమ్స్, రామ య్య, రామక్రిష్ణబాబు, వినయ్, చంద్రశేఖర్, భార్గవ, సత్యనారాయణ, గిరి, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఏఆర్ పోలీసుల ఆధ్వర్యంలో 5కెరన్



5కెరన్ ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసు అకాడమీ 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఆర్ పోలీసు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయం లోని పరేడ్‌మైదానంలో 5కెరన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా, శారీరకగా బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారన్నారు. భారతదేశ హోం మినిస్టర్ అమిత్‌షా నేషనల్ పోలీసు అకాడమీ ఉత్సవాలలో వర్చువల్ విధానంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, ఏఆర్ డీఎస్పీ ఇలియాజ్‌బాష, ఆర్‌ఐలు పోతులరాజు, వివిఎస్. రమణ, ఏఆర్‌ఆర్‌ఎస్‌ఐల, ఏఆర్ ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పులు ఉంటే సరిచేసుకోండి .. ఏఓ ఫనిశ్వర్ రెడ్డి



జాబితా ప్రదర్శిస్తున్న ఏఓ, సర్పంచ్ లు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ఖరీఫ్–2023వ సంవత్సరానికి సంబంధిం చి వ్యవసాయ శాఖ అధికారులు రైతులు సాగుచేసిన ఈ-క్రాప్ నమో దు ముసాయిదా జాబితాను రైతులు తనిఖీ కోసం గ్రామ సచివాలయాల ఎదుట ప్రదర్శించామని మండల వ్యవసాయ అధికారి పనీశ్వర్ రెడ్డి శుక్రవారం ఇస్కాల గ్రామం లోనీ ఆర్ బి కే వద్ద వివరాల జాబితాను ప్రదర్శించారు. ఈనెల 29వ తేదీ వరకు అందుబాటులో ఉంచుతామని ఎవరైనా రైతులు ఈ ముసాయిదా జాబితాలో ఏమైనా తప్పులు, అభ్యంతరా లు ఉన్నా సంబంధిత ఆర్బికే అధికారికి తెలియజేయాలన్నారు. ప్రతి రైతు జాబితాలో తమ పేరు నమోదు అయ్యిందో, లేదో చూసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈక్రాప్ నమోదు లో ఏవైనా తప్పులు ఉంటే అభ్యంతరాలను సంబంధిత అధికారులకు ఈనెల 29వ తేదీ లోపల తెలియజేస్తే తగు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి ఆర్ బి కే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మద్దూరమ్మ తల్లి ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల



మద్దూరు గ్రామంలో ప్రతిష్టించిన మద్దూరమ్మకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గంగుల

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని మద్దూరు గ్రామంలో వెలసిన గ్రామ దేవత మద్దూరమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల పిలుపు మేరకు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోని గ్రామ దేవత మద్దూరమ్మ తల్లిని దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు కైప వెంకటసుబ్బయ్య శర్మ, పుల్లయ్య స్వామి రామ తేజస్వామి. శ్రీనివాసులు స్వామి, మురళీ స్వాముల వేద మంత్రోఛ్ఛారణతో శుక్రవారం ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన మద్దూరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ధాన్యాది వాసానంతరం. మహాస్నపనం,ఆవాహిత హెూమాలు,యంత్రప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట పూర్ణాహుతి, మహామంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జెల రాఘవేంద్రారెడ్డి, మండల వైఎస్సార్సిపి మండల అధ్యక్షుడు జి.కుమార్ రెడ్డి, సింగలి వ్యండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మండల నాయకులు శ్రీనివాసులరెడ్డి, మహబుబ్ షరీఫ్, జమాల్ వెంకట్రాంరెడ్డి కమిటీ సభ్యులు సుగుణాకర్ శెట్టి, రమణయ్య, నాగేశ్వరరావు, సాల్మను ,చిన్న దస్తగిరి, సుబ్రహ్మణ్యం, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జొహరాపురం ఉరుసులో పాల్గొన్న టీజీ భరత్



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగరంలోని జోహరాపురంలో జరిగిన హజరత్ సయ్యద్ అల్లాబకాష్ ఖాద్రి దర్గా 370వ ఉరుసులో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ పాల్గొన్నారు. దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసి కట్టుగా ఉరుసులో పాల్గొనడం సంతోషించే విషయమన్నారు. మన భారతదేశంలోనే ఇలాంటి గొప్ప సంప్రదాయం ఉందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి నీటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకున్నట్లు టీజీ భరత్ తెలిపారు. అంతకుముందు శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటి దగ్గర దర్గాకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉంచిన కిస్తీ ప్రసాదానికి ఆయన టెంకాయ కొట్టి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాదరణను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు

- ధైర్యంగా ఉండండి..రాబోయే రోజులు మనవే
- క్యాడర్‌కు టిడిపి నేతల భరోసా
- ఓటరు జాబితాపై అప్రమత్తంగా ఉండండి
- వైసిపిపై ప్రజా వ్యతిరేకత పెరిగిపోయింది
- ఏ ముఖం పెట్టుకొని బస్సుయాత్ర చేస్తున్నారు
- ఏజెన్సీ ప్రాంతాలలో గంజాయి సాగు చేస్తున్నారు
- టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ల పర్యటనలకు వస్తున్న విశేష ప్రజాదరణను చూసి ఓర్వలేకనే వైసిపి అక్రమ కేసులు బనాయిస్తుందని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్, ప్యాపిలి మండలాల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, గండికోట రామసుబ్బయ్య, బేతంచెర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలిచౌదరిల అధ్యక్షతన డోన్ నియోజకవర్గం టిడిపి విస్త ృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు కమతం కాటమయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావుయాదవ్, వలసల రామకృష్ణ హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఏ చిన్న అవినీతి మచ్చలేని చంద్రబాబును అక్రమ కేసులతో వేధిస్తున్న వైసిపి సర్కార్‌పై నానాటికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులకు ఏ ఒక్క టిడిపి కార్యకర్త, నాయకుడు భయపడాల్సిన పనిలేదని కష్టాల్లో ఉన్న కార్యకర్తల కోసం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రాబోయే రోజులు మనవేనని భరోసానిచ్చారు. అదేవిధంగా బీసి కార్పోరేషన్లు, ఎస్సి సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి బీసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలను మోసం చేసిన వైసిపి సర్కార్ ఏ ముఖం పెట్టుకొని బస్సుయాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, ప్రతి ఒక్క బూత్ ఇంచార్జ్ తాజా ఓటర్ జాబితాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా టిడిపి ప్రకటించిన మిని మేనిఫెస్టోను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఏజెన్సీ ప్రాంతాలలో కాఫి ఎస్టేట్లు సాగు చేస్తే నేడు వైసిపి నాయకులు గంజాయి సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్‌ఈ. రాఘవేంద్ర, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, టిడిపి ఎస్సిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున, నియోజకవర్గ టిడిపి యువనాయకుడు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి సుధాకర్, టిడిపి నాయకులు మేకల నాగరాజు, దేవరబండ వెంకటనారాయణగౌడ్, సత్యం, తిమ్మయ్యయాదవ్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షుడు భూశెట్టి సుంకయ్య, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, గోసానిపల్లె మల్లయ్య, అంకిరెడ్డి, మహమ్మద్‌రఫీ, బుగానిపల్లె రమేష్, మెట్టుపల్లె సుదర్శన్, యాపదిన్నె రామిరెడ్డి, కమలాపురం రమేష్, కేబుల్ కిరణ్, ఐ టిడిపి పీరా, చనుగొండ్ల కాశి, వలసల రవి, సీసంగుంతల బబ్లుయాదవ్, చిన్నమల్కాపురం చంద్ర, తిమ్మాపురం సుధాకర్‌నాయుడు, పెద్దకాంత్, బోయ వీరాంజి, ధర్మారం బోయ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎం ఎస్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నేషనల్ మిన్స్, మెరిట్ స్కాలర్‌షిప్–2023రరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఉపకార వేతనాలపై ఎన్ఎంఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాల డీఈవో రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్‌కార్డుపై ముద్రించిన విధంగా ఆధార్, బ్యాంక్ పాస్‌పుస్తకం వివరాలతో నవంబర్ 30వతేదీలోపు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 2019 నవంబర్, 2022 నవంబర్, 2023మార్చిలో ఎంపికైన ప్రభుత్వ ఎయిడె, పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా తప్పకుండా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. లేదంటే ఉపకార వేతనం మంజూరు కాదన్నారు. సకాలంలో విద్యార్థులు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# తప్పుడు కేసులకు మూల్యం తప్పదు..

**డోన్ టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**

**తప్పుడు కేసులకు భయపడను**

**అన్నింటికి సిద్ధపడే రాజకీయం చేస్తున్నా..**

**నా కేడర్‌ను ఎలా కాపాడుకోవాలో నాకు తెలుసు**

**ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చి తీరుతాం**

**ధర్మారంలో బైపాస్ రోడ్డు అడ్డుకుంది నువ్వు కాదా..**

**మేము ఇచ్చిన పట్టాలే తిరిగి ఇచ్చావు**

**సెల్ టవర్ వేయించావా స్థాయికి తగ్గట్టు మాట్లాడాలి**

**మంత్రి బుగ్గనపై ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ఫైర్**



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** గత వారం రోజుల నుండి ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనపై తప్పుడు కేసులు బనాయించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని, నేడు నియోజకవర్గంలో తనతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలపై పెట్టే ప్రతి ఒక్క తప్పుడు కేసుకు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మంత్రి బుగ్గనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అదేవిధంగా ఇటీవల బుగ్గన చేసిన ఆరోపణలపై కూడా ఆయన స్పందించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్త ృతస్థాయి సమావేశంలో ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాము అన్నిటికి సిద్ధపడే రాజకీయాలు చేస్తున్నామని, అప్పుడే కేసులకు భయపడే ప్రసక్తిలేదని తేల్చిచెప్పారు. టిడిపి కేడర్‌ను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసు అన్నారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల పట్టణాల్లో పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసేందుకు తాము అన్ని విధాలా ఆలోచన చేసుకున్న తరువాతే ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. ఆరునూరైనా మౌళిక వసతులతో కూడిన కాలనీలను ఏర్పాటు చేసి ప్రజలకు స్థలాలు పంపిణీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇళ్ళ స్థలాల పంపిణీపై మంత్రి బుగ్గన చేసిన ఆరోపణలు అర్థరహితమని, మేము ఇచ్చిన హామి నెరవేర్చని పక్షంలో ప్రశ్నించాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే ధర్మారం బైపాస్ రోడ్డుకు ఏడు కోట్ల రూపాయల నిధులు వస్తే అడ్డుకున్నది నువ్వు కాదా అని బుగ్గనను ప్రశ్నించారు. ధర్మారంలో 2008లోనే సెంటున్నర చొప్పున మేము ఇళ్ళ పట్టాలు ఇస్తే తిరిగి అవే ఇళ్ళ పట్టాలను సెంటుబావు చేసి ఇచ్చారు తప్ప ప్రత్యేకంగా ఒరగబెట్టిందేమిలేదని మండిపడ్డారు. ధర్మారంలో సెల్ టవర్ వేయించానని మంత్రి బుగ్గన చెప్పుకోవడం తన స్థాయికి తగదని హితవు పలికారు. నియోజకవర్గంలో ఉన్న వందలాది టవర్స్‌ను బుగ్గన వేపించారా అని ఎద్దేవ చేశారు.

# కర్నూలు ఒయాసిస్‌ఫెర్టిలిటీలో అధునాతన చికిత్స

**– ఓ జంటకు గర్భం**

**– ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి**



మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి




ఫెర్టిలిటీ ద్వారా జన్మించిన శిశువులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాయలసీమలోని కర్నూలులో ఆధునాతన చికిత్స అయిన కెపా(సీఏపీఏ) ఐవీఎం ద్వారా ఓ జంట గర్భం దాల్చడం చాలా ఆనందంగా ఉందని ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లీనికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం నగరంలోని గాయత్రిఎస్టేట్ ఒయాసిస్ ఫెర్టిలిటీ హాస్పిటల్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి తక్కువ కేంద్రాల్లో అత్యాధునిక ఐవీఎం చికిత్స అందుబాటులో ఉందన్నారు. తమ ఫెర్టిలిటీ సెంటర్ తల్లిదండ్రులకు స్నేహపూర్వకమైన వన్‌స్టాప్, డే-కేర్ క్లీకిన్‌ను అందిస్తుందన్నారు. 2009లో ప్రారంభమైనప్పటి నుంచి ఒయాసిస్ అంతర్జాతీయ అనుభవం కలిగిన అనుభవజ్ఞులైన వంధత్వ నిపుణుల బృందం నేతృత్వంలోని అధిక నాణ్యత సేవల ద్వారా అత్యధిక విజయాలతో అద్భుతమైన ఖ్యాతిని పొందిందన్నారు. సంతానం లేని దంపతులు తమ సెంటర్‌ను సంప్రదిస్తే 100శాతం సంతానం కలిగే విధంగా చికిత్స అందిస్తామన్నారు. ఎంతోమంది దంపతులకు ఒత్తిళ్లు, ఆహారపు అలవాట్లు, మారిన కాలం కారణం సంతానం కలగడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాంటి దంపతులు తమను సంప్రదించాలన్నారు. అనేకమంది డాక్టర్లను సంప్రదించి పిల్లలు కలుగని ఓ జంట తమను సంప్రదించడంతో వారికి చికిత్స అందించి గర్భం వచ్చేలా చూశామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో 30కుపైగా కేంద్రాలకు విస్తరించిందన్నారు.

# ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం – రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం




సీఎం మెమోంటోను అందజేస్తున్న మంత్రి జయరాం

**ఆస్పరి,మేజర్‌న్యూస్ :** వైద్య, విద్య రంగంలో దేశానికి ఆదర్శంగా సీఎం జగన్‌రెడ్డి తీర్చి దిద్దారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నహోతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచు హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జయరాం ముఖ్యఅతిధిగా పాల్గొని ఏర్పాటు చేసిన చికిత్స రూంలను పరిశీలించి చికిత్స కోసం వచ్చిన వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సభలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలకోసం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రజారోగ్య రంగంలో జగనన్న సురక్ష పాత్ర జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కీలకపాత్ర పోషించిందన్నారు. రాష్ట్రంలో 1.42 కోట్ల కుటుంబాలకు సంజీవిని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆయా కుటుంబాలకు ఏదైనా అనారోగ్యం వస్తే రూపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం చేయిస్తారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని రంగాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి చేస్తున్నారన్నారు. దేశంలో 5 కోట్ల జనాభాకు సంక్షేమ పథకాలను అందించడమేకాకుండా అభివృద్ధి పనులు, నాడు నేడు, విద్యాకానుక, విద్యాదీవెన, అమ్మ ఒడి పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఇంచార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, సొసైటీ ఛైర్మన్ కట్టేల గోవర్ధన్, సొసైటీ సీఈఓ ఆశోక్, ఆలూరు మండల కన్వీనర్ వీరేష్, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్ యాదవ్, హలిగేరనాయుడు, ఎల్లప్ప, ఆంజనేయ, గ్రామ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్- వీఆర్ఓ సస్పెండ్

**ఉత్తర్వులు జారీ చేసిన నంద్యాల జిల్లా కలెక్టర్ సామూన్**

**నంద్యాల, మేజర్ న్యూస్ :**

రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా భూములను నమోదు చేసిన ఒకప్పుటి ఆత్మకూరు సీనియర్ అసిస్టెంట్ ప్రస్తుతం అవుకు రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ వై. శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెం.929లో 10.04 ఎకరాల విస్తీర్ణ దేవాదాయ భూములను రెవెన్యూ రికార్డులో అప్పటి సీనియర్ అసిస్టెంట్ వై. శ్రీనివాసులు తారుమారు చేసిన విషయం తాజాగా బయటపడటంతో సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ రికార్డ్స్ లో తారుమారుకు పాల్పడిన అప్పటి రెవెన్యూ ఆఫీసర్ వెంకటరమణను సస్పెండ్ చేశారు. ప్రస్తుతం వెంకట రమణ జూపాడుబంగ్లా మండలం 80 బన్నూర్ గ్రామ రెవెన్యూ ఆఫీసర్ గా పని చేస్తున్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేత



లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 110 మంది లబ్ధిదారులకు గురువారం ఇంటికి సంబంధించినడాక్యుమెంట్లను అందజేశారు. శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి సారిక రెడ్డి, సోదరి అవంతి రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొనిలబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి కమిషనర్ రమేష్ బాబు కౌన్సిలరుగోట్లూరు సుధాకర్ రెడ్డి,మండల కో ఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్ వైసీపీ నాయకులు మున్సిపాలిటీ ఇంచార్జ్ గోపవరం నరసింహారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కటార్‌కొండ విద్యార్థిని ఎంపిక



**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కటార్‌కొండ గ్రామ విద్యార్థిని శ్రావణసంధ్యను రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటిలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రంగ స్వామి తెలిపారు. ఇటీవల నంద్యాలలో జరిగిన కేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ నందు యు–17 బాల్ బ్యాడ్మింటన్ సెలెక్షన్స్‌లో ప్రతిభ కనపరిచిందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థిని శ్రావణసంధ్య ను నవంబర్ 4 నుంచి 6 వరకు నెల్లూరు లో జరుగుతున్న పోటిలలో పాల్గొంటుందని ఆయన చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపికైన విద్యార్థినిని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవిందురెడ్డి, ఉపాధ్యాయులు, ఆ గ్రామ నాయకులు ఇంకా పలువురు అభినందించారు.

# ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు



దస్తగిరి స్వామి దర్గావద్ద ప్రత్యేక ఫాతేహాలు నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని కోట గడ్డ వీధిలో వెలసిన దస్తగిరి స్వామి దర్గా వద్ద గురువారం గంధం, శుక్రవారం ఉరుసు కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి స్వామికి జెండాలను ఉరేగించి, గంధంకార్యక్రమాన్ని నిర్వహించారు . అలాగే శుక్రవారం ఉరుసు సందర్భంగా నిర్వహిం చిన ప్రత్యేక ఫతేహాలలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి,జెసిఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్. బాబులాల్ పాటు వైఎస్సార్సిపి నాయకులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ముల్లా రఫీ, వార్డు మేంబర్లు వి.షరీఫ్, ముల్లా బురాందీన్, ప్రచార కార్యదర్శి ఎం.రఫీ నిర్వాహకులు మహబుబ్బాష, పిట్టర్గారి మాబు, అహమ్మద్ ఆలీ, ఖలందర్, నాయబ్, మున్నా రఫీ తదితరులు పాల్గోన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాల మూసివేత

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నేడు పాక్షిక చంద్రగ్రహణం కారణంగా వివిధ ఆలయాలను మూసివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారులు తెలిపారు. బనగానపల్లె మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం శనివారంనాడు రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 4గంటల నుండి ఆదివారం ఉదయం 6గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ ఈ.వొ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారంనాడు ఆలయ సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం తిరిగి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. అలాగే నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయాన్ని కూడా శనివారం సాయంత్రం 4గంటల నుండి ఆదివారం ఉదయం 7గంటల వరకు మూసివేయడం జరుగుతుందని ఈ.వొ రామానుజన్ తెలిపారు. భక్తులకు శనివారం నాడు సాయంత్రం 4గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తిరిగి ఆదివారం ఉదయం 7గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతి కల్పిస్తామని వారు తెలిపారు. ఇవేకాక మండల పరిధిలో ఉన్న వివిధ ఆలయాలను సైతం చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయడం జరుగుతుంది.

# జగనన్న సురక్ష పేదలకు వరం



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరమని వైసీపీ రాష్ట్ర నాయకులు, కర్నూలు జిల్లా జేసీఎస్ కో–ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని 43వార్డు ఇందిరానగర్‌లోని వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తెర్నేకల్లు సురేంద్రరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు అన్ని రకాల వైద్యసేవలు అందించాలన్నారు. అందుబాటులో మందులను ఉంచుకోవాలన్నారు. డాక్టర్ నాగసౌమ్య రెడ్డి, వార్డు ఇన్‌చార్జి మల్లికార్జున, సీనియర్ నాయకులు తిరుమలేశ్వరరెడ్డి, మైనార్టీ నాయకులు నన్నూరుబేగ్, పులిచేరేష్, సచివాలయ కన్వీనర్లు షేక్‌వాహిదా, షేక్‌షమీన్‌భాను, మహమ్మద్‌గౌడ్, షఫి, డాక్టర్లు ఇస్మాయిల్,అన్వర్,తబస్సుమ్ ,సచివాలయ సిబ్బంది, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్దే తెదేపా లక్ష్యం

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పరిపాలన అందిస్తుందని టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని చిన్న దేవలాపురం గ్రామంలోని 153వ బూత్ కన్వీనర్ తాటికొండ మహేష్‌బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అందించిన పరిపాలన మరియు అభివృద్ధి గురించి గ్రామంలోని ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. అన్యాయంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించి వైసీపీ నాయకులందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు వైసీపీ ఆగడాలను క్షుణ్ణంగా ఆలోచిస్తున్నారని వారికి తగిన గుణ పాఠం చెప్పేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరు సంసిద్ధులై ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గరాముడు, షేక్ హుసేన్ బాష, పుల్లయ్య, మాజీ ఎంపీటీసి తిమ్మసారి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



తెదేపా ప్రభుత్వ పరిపాలన గురించి వివరిస్తున్న దృశ్యం

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఆరోగ్యం పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో, తహసీల్దార్, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోటరీబాష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో మీ గ్రామంలోనే మీకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించి అందుకు అవసరమైన మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుసేనాపురం పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, సిబ్బంది, గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు పెద్దపీట

**- ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శుక్రవారం తుగ్గలిలోని జగనన్నను మరోసారి ఎందుకు ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని విషయాలపై గృహసారధులకు, సచివాలయం కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ మండల కన్వీనర్ జిట్ట నగేష్‌యాదవ్, సచివాలయం మండల కన్వీనర్ హనుమంతుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. స్థానిక వైసీపీ నాయకులు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హుసేని, అట్లాగోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చాంద్‌బాష, రాజు, రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, రఘురాంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్తప్ప, గిరిగేట్ల పక్కీరప్ప, రఘు, బాబునాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

# రైతుల కోసం కదం తొక్కిన ఎర్ర దండు

## కరువు జిల్లాగా ప్రకటించాలంటూ రోడ్డు దిగ్బంధనం

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎర్రదండు కదం తొక్కింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ శుక్రవారం వందలాది మంది దేవనకొండ టర్నింగ్ దగ్గర రాస్తారోకో చేపట్టి దాదాపు రెండు గంటల పాటు రోడ్డు దిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిలో వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,ప్రధాన కార్యదర్శి రామకృష్ణలు మాట్లాడుతూ జిల్లాలో ఈ యేడాది వర్షాలు కురవకపోవడంతో రైతులు తమ పంట పొలాలకు పెట్టుకున్న పెట్టుబడులు కూడ రాక అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కానీ ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు.రైతన్నలు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని కాబట్టి రైతుల బ్యాంకులో తీసుకున్న వ్యవసాయ అప్పులను మాఫీ చేసి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎకరాకు 30 వేల నుండి 50 వేల దాకా నష్టపరిహారాం అందించాలని అలాగే బోరు బావుల కింద వ్యవసాయం చేసుకునే రైతులకు 9గంటలు ఉచిత విధ్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. పనులు లేకపోవడంతో చాలా మంది కూలీలు ఇతర ప్రావతాలకు వలస వెళుతున్నారని కాబట్టి ఆసక్తిగల వారందరికీ ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పత్తికొండ ఆర్డీఒ వచ్చి మా డిమాండ్లపై హామీ ఇచ్చేవరకు తమ రాస్తారోకోను విరమించేది లేదని తెలపడంతో స్థానిక తహాశీల్దార్ వెంకటేశ్ నాయక్,వ్యవసాయాధికారి సురేశ్ బాబు,యస్ఐ భూపాలుడు రైతు సంఘం నాయకుల దగ్గరకు చేరుకొని రైతుల సమస్యలపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రోడ్డు దిగ్బంధనం వలన ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని సూచించడంతో విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.హనుమంతు, బాలకృష్ణ, శ్రీరాములు, రంగస్వామి, రామాంజనేయులు, నాగేష్, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.




రోడ్డుపై బైటాయించిన రైతు సంఘం నాయకులు

## బస్సు యాత్ర చేస్తే

# సామాజిక న్యాయం జరుగుతుందా



బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సామాజిక న్యాయం పేరుతో వైసీపీ మంత్రులు బస్సు యాత్ర చేస్తే సామాజిక న్యాయం జరుగుతుందా అని టీడీపీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 217జివోతో 15లక్షల మంది మత్స్యకారులను రోడ్డున పడవేయడం సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కార్పొరేషన్ల నిధులను దారిమళ్లించిన జగన్ ప్రభుత్వానికి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. ప్రభుత్వ సలహాదారులుగా 42మంది ఉంటే 35మంది రెడ్డి కులస్తులు ఉంటే ఇది సామాజిక న్యాయమా అన్నారు. బీసీలోని 139 కులాల కోసం 56 కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఆ కార్పొరేషన్లకు చిల్లిగవ్వ నిధులు ఇవ్వకుండా నవరత్నాల పేరిట తమ కులం వారికి జరిగిన లబ్ధిని లెక్క వేయడమే ఆయా కుల కార్పొరేషన్ల బాధ్యతని ఒక్క లబ్ధిదారుని ఎంపిక చేసే అధికారం కూడా చైర్మన్, డైరెక్టర్లకు లేదని వీరిని ఉత్సవ విగ్రహాలుగా ఈ జగన్ ప్రభుత్వం వాడుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారికి రాష్ట్ర ప్రజలే సమాధి చేస్తారని ఆయన హెచ్చరించారు.

# పార్నపల్లి దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** శుక్రవారం రాత్రి మండలంలోని పార్నపల్లి గ్రామము సమీపాన ప్రభాత్ కాలేజీ దగ్గర ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితిని వారి బంధువులతో అడిగి తెలుసుకున్నారు. ఎస్సై మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా మార్టూరు కి చెందిన రఫీ ,మస్తాన్, మరికొంత మంది యువకులు విహారయాత్ర కోసం గురువారం రాత్రి మార్టూరు నుంచి 5 బైకులలో పది మంది శ్రీశైలం, మహానంది పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని బయలుదేరారు. శుక్రవారం ఉదయం శ్రీశైలం దర్శనం చేసుకొని మహానందికి బయలుదేరగా పార్నపల్లె ప్రభాత్ కాలేజీ దగ్గర రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. బోయారేవుల గ్రామానికి చెందిన గుండం పుల్లయ్య కుమారుడు డేవిడ్ (22 )నంద్యాల వెళ్లి వస్తుండగా ,అప్పుడే శ్రీశైలం నుండి విహార యాత్ర కోసం వస్తున్న కరీం (26) బైకులు ఎదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందరాని తెలిపారు. మార్టూరుకు చెందిన మరొక వ్యక్తి రఫీకి గాయాలయ్యాయని వారి బంధువులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.



ఇద్దరు యువకులు మృతి

## జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలను

# త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమ నిర్వహణ లో భాగంగా శుక్రవారం కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎంపీపీ బి శారద, జిల్లా, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరిస్తే జిల్లా వరకు రావలసిన అవసరం ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంటును కార్యాలయాల వద్దకు పిలిపించి ఎండార్స్మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని దీని వల్ల అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తమే మండల స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రీ సర్వే జరిపించాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు



గోకులపాడు గ్రామ రైతు శ్రీనివాసరెడ్డి నాకు సర్వే నెంబర్ 1/B1 లో2 ఎకరాల 1 సెంటు భూమి కలదని, భూమి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయించాలని కోరారు.

చిన్నటేకూరు గ్రామ రైతు సుంకన్న నాకు సర్వే నెంబర్ 2/2 లో ఒక్క ఎకరా 9 సెంట్ల భూమి కలదని, నా భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని నాకు న్యాయం చేయాలని కోరారు.

గోకులపాడు గ్రామ రైతు బి గిడ్డయ్య నాకు సర్వే నెంబర్ 185/1 లో 05 సెంట్ల భూమి కలదని ఆన్ లైన్ లో నా పేరుకు బదులుగా వేరే వారి పేరు నమోదు చేశారని అలాకాకుండా నా పేరునే నమోదు చేయాలని కోరారు.

పెద్దటేకూరు గ్రామం ఎంపీటీసీ కె మునిస్వామి గ్రామంలోని మసీద్ దగ్గర నుండి పాత గ్రామపంచాయతీ కార్యాలయం వరకు రోడ్డు సరిగా లేదు సీసీ రోడ్డు వేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# ఏ ప్రభుత్వమైనా విద్య, వైద్యంపై దృష్టి సారించాలి

- సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ
- నాడు నేడు,జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలపై మాజీ జెడి ప్రశంసలు
- శ్రీశైలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పాతో కలసి పాల్గొన్న మాజీ జెడి



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ఏ ప్రభుత్వమైనా విద్య,వైద్యంపై దృష్టి సారించి వాటిని పట్టించుకుంటే ఆ ప్రాంత ప్రజలు ఆనందంగా ఉంటారని సిబిఐ మాజీ జెడి,శ్రీశైలం ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ వి.వి.లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం శ్రీశైలంలోని సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డితో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలో ఎంతో చక్కగా ముస్తాబయ్యాయని, అంతేకాకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద చక్కటి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కూడా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సాధారణంగా ఎక్కడ మెడికల్ క్యాంపులు నిర్వహించిన ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏర్పాటు చేసి తర్వాత వదిలేస్తారని కానీ జగనన్న సురక్ష పథకం ఆలోచన ఆ విధంగా లేదని ప్రతి గృహములో అనారోగ్య సమస్యలను గుర్తించి ఆరు నెలల పాటు మానిటరింగ్ చేస్తూ మందులను అందించటం హర్షించదగ్గ విషయమని ప్రభుత్వ పథకాలపై ఆయన ప్రశంసలు కురిపించారు.శ్రీశైలం ప్రాజెక్టు వజ్రోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని ఆహ్వానించేందుకు వచ్చిన తనను ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. అంతకంటే ముందు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని పేద ప్రజల కోసం జగనన్న అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.కుల,మత,రాజకీయాల అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే ఏకైక ప్రభుత్వం తమ వైసీపీ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడి ఏపీ డాక్టర్ బి.రవీంద్రారెడ్డి మండల తహశీల్దార్ రాజేంద్ర సింగ్,డాక్టర్ సోమశేఖర్, వైసీపీ నాయకులు,శాఖల అధికారులు,సచివాలయం సిబ్బంది,గృహసారథులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ధీమా

**ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం**

**నగర మేయర్ బి.వై. రామయ్య**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల ఆరోగ్యానికి ధీమా లభించిందని నగర



మేయర్ బి.వై. రామయ్య అన్నారు. శుక్రవారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డులోని 46వ సచివాలయం హౌసింగ్ బోర్డు కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారితో మేయర్ మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యం అందక ఏ ఒక్కరూ బాధపడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తద్వారా పేదలకు సిఎం మెరుగైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. ప్రజల వద్దకే ప్రభుత్వం అనే ముఖ్య మంత్రి నినాదానికి ఇదొక ఉదాహరణగా అభివర్ణించారు.రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, శిబిరం ఇంచార్జ్ మౌనికరెడ్డి, నాయకులు కనికే శివరాం స్వామి, రాజేష్, చంద్ర మోహన్, శ్రీనివాసరెడ్డి, తిరుపాలు, సంతోష్, రంగస్వామి, డి.పెద్దయ్య, తిరుపాలు, కృష్ణ, కొండయ్య, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ఉచిత సామూహిక సేవగా చండీహోమం

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీశైల దేవస్థానంలో ఉచిత సామూహిక సేవలలో భాగంగా శుక్రవారం చండీహోమాన్ని నిర్వహించారు. తెల్లరేషన్కార్డు కలిగిన వారి సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఉచిత సామూహిక సేవలలో భాగంగా చంద్రపతి కల్యాణ మండపంలో చండీహోమం నిర్వహించడం జరిగింది.కాగా ఈ ఉచిత సేవకై ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులచేత ఉదయం సామూహిక చండీహోమం జరిపించబడింది. ఈ సామూహిక చండీహోమంలో ముందుగా భక్తులందరి గోత్రనామాలతో సంకల్పం జరిపించబడింది.అనంతర కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించి తరువాత చండీహోమం జరిపించబడింది.హోమములో పాల్గొన్న భక్తులందరికీ అతిశ్రీఘ్ర దర్శనం క్యూలైను ద్వారా శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది.స్వామివారి దర్శనానంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. సేవాకర్తలకు 2 లడ్డూ ప్రసాదాలు



అందజేసి దర్శనానంతరం భక్తులందరికీ దేవస్థానం అన్నపూర్ణభవనం నందు భోజన సదుపాయం కూడా కల్పించబడింది.కాగా ఈ సామూహిక చండీహోమంలో స్థానికులే కాకుండా నంద్యాల, కర్నూలు, మార్కాపురం, తెనాలి, తిరుపతి, బాపట్ల, అనంతపురం, గుంటూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన వారు కూడా పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత మార్కెట్ రాకెట్స్

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల మండల పరిధిలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన రాజశేఖర్ క్రికెట్ మెమోరియల్ టోర్నమెంట్ ముగిసింది.మొత్తం 36 జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొనగా మొదటి బహుమతి రూ.20వేలు మార్కెట్ రాకెట్స్,రెండవ బహుమతి రూ.10వేలు శ్రీశైలం బుల్లెట్స్ జట్టు, మూడవ బహుమతి రూ.3వేలు నల్లమల్ల టైగర్స్ జట్టు గెలుపొందాయి.గెలుపొందిన జట్లకు నిర్వాహక కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.కాగా తమ మిత్రుడు దర్శనం రాజశేఖర్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటు ద్వారా మొదటి బహుమతి సాధించిన మార్కెట్ రాకెట్స్ టీం వారు అందుకున్న మొదటి బహుమతి రూ.20వేలు రాజశేఖర్ కుటుంబానికి అందజేసి తమ స్నేహభావాన్ని,మానవత్వాన్ని చాటుకున్నారు.శ్రీశైల మండల పరిధిలో ఏ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన మార్కెట్ రాకెట్స్ క్రీడాకారులు తమ ప్రతిభను కనపరుస్తూ అత్యధికంగా టోర్నమెంట్లలో మొదటి బహుమతినే కైవసం చేసుకొని తమ సత్తా చాటుతున్నారు. స్నేహితుని జ్ఞాపకార్థం వారు నిర్వహించిన టోర్నమెంట్ లో సాధించిన ప్రైజ్ మనీ కూడా ఆ కుటుంబానికి సాయం చేయటం పట్ల పలువురు మార్కెట్ రాకెట్స్ టీమును అభినందిస్తున్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే వినతి పత్రం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న చెప్పుదాం స్పందన కార్యక్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సృజన ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పి దస్తగిరి, సహాయ కార్యదర్శి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు మధు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉంటున్న జర్నలిస్టులకు పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని వారు కోరారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రాయితీ ఇచ్చారన్నారు. కర్నూలు జిల్లాలో కూడా జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వాలని జగనన్న చెప్పుదాం అనే స్పందన కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మధు, పురుషోత్తం, శివ తదితరులు పాల్గొన్నారు.

## పసుపులలో శ్రీ మద్దిలేటి నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు



**కర్నూలు, మేజర్‌న్యూస్:** కర్నూలు మండలం పసుపుల గ్రామంలో శ్రీమద్దిలేటి లక్ష్మినరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఉటుకూరు కుటుంబం ఆధ్వ ర్యంలో రెండురోజులుగా జల ధివాసం.. దాన్య ధివాసం.. హోమాది పూజ కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. శుక్రవారం విగ్రలహాలను ఊరేగింపు గావించారు. శ్రీమన్నారాయణ నామ జపం తో పసుపుల గ్రామం పులకించింది.. శనివారం శ్రీ స్వాముల వారి విగ్రహ ప్రతిష్టపనా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తిరుపాలు, రాంప్రసాద్, ఈరన్న, వెంకటరాముడు అమరావతి, జానకిరాముడు, శ్రీరాములు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో రైతు గ్రామ సభలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలంలోని కానాల, ఊడుమాల్పురం గ్రామాలలో శుక్రవారం రైతు భరోసా కేంద్రంలో గ్రామ సభలు నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2023కాలానికి సంబంధించి ప్రతి గ్రామంలో రైతులు వేసిన పంటలను గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు ఈ పంటలో నమోదు చేశారు.వారి వివరాలను ఈనెల 26 నుంచి 29 వరకు సభలు నిర్వహించి సామాజపిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రంలో ఉంచామన్నారు పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తాము వేసిన పంటల వివరాలు, విస్తీర్ణం, నీటి ఆధారం, పంట రకములను చూసుకుని ఏదైనా తప్పుగా నమోదు జరిగి ఉంటే వెంటనే స్థానిక రైతు భరోసా కేంద్రంలో రాతపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చినచో సరిచేయబడును. కావున నంద్యాల మండలంలోని ప్రతిరైతు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, వ్యవసాయ విస్తరణాధికారి మణిమోహన్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు పుష్పలత, సంధ్యారాణి, జకీయ భాను, రైతులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు వజ్రోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- సిబిఐ మాజీ జెడి,పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నేడు వజ్రోత్సవాల వేడుకలు
- పూర్వ విద్యార్థులతో సున్నిపెంటలో పండగ వాతావరణం

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు 60 వసంతాల (వజ్రోత్సవ) వేడుకలను రెండు రోజులు పాటు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్, సిబిఐ మాజీ జెడి వి.వి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.శ్రీశైలం,డ్యాం,ప్రభుత్వ వైద్యశాల పాఠశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి నుండి అంకిత భావంతో విధులు నిర్వహించిన అధికారులను,ఉపాధ్యాయులను కార్మికులను,విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించనున్నారు. అలాగే బ్లడ్ డొనేషన్ క్యాంపును కూడా నిర్వహిస్తున్నారు. రెండు రోజులు పాటు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ(సుండిపెంట) లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇక్కడ చదువుకొని ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులందరూ శ్రీశైలం ప్రాజెక్టు రావటంతో పండగ వాతావరణం నెలకొంది.తాము చదువుకునే రోజుల్లోని జ్ఞాపకాలు చిలిపి పనులను నెమరు వేసుకునేందుకు పలు బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు అందరూ



రాకతో సందడి వాతావరణం నెలకొంది.

**రక్తదానం,అవయదానంపై బ్రోచర్ విడుదల**

శ్రీశైలం ప్రాజెక్టు వజ్రోత్సవ వేడుకలను శ్రీశైలం ప్రాజెక్ట్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 28,29 తేదీల్లో శ్రీశైలం ప్రాజెక్ట్ హై స్కూల్ నందు వేడుకలను నిర్వహిస్తున్నరు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న రక్త దానం,అవయదానం గురించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్రోచర్స్ ను శుక్రవారం సిబిఐ మాజీ జెడి,స్పోస చైర్మన్ వివి. లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రెడ్ క్రాస్ శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ నాగశేషు విడుదల చేశారు.69 సార్లు రక్త దానం చేసి స్ఫూర్తి ప్రదాత నిత్య సమాజ సేవకులు శ్రీశైలం ప్రాజెక్ట్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ వి.వి.లక్ష్మి నారాయణ అని ఆయన సేవలు నాగశేషు కొనియాడారు.ఈ వేడుకలలో భాగంగా 29వ తేదీ ఆదివారం ఉదయం ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరము అలాగే ఆర్గాన్ డొనేషన్



నిర్వహిస్తున్న సందర్భంగా స్పోస సభ్యులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.అలాగే 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాలు వయస్సు కలిగి ఆరోగ్యంగా వున్న వారు ఈరక్తదాన కార్యక్రమంలో పాల్గొన వచ్చు అని కోరారు.ఈ కార్యక్రమంలో స్పోసా సెక్రటరీ వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ హరినాథ్,రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ఎంసీ మెంబర్,శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ నాగ శేషుతో పాటు సభ్యులు విజయ లక్ష్మి,నాగార్జున,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్**




మాట్లాడుతున్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జిల్లాలో మత్తుపదార్థాలను నియంత్రించేలా ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌లో మత్తు పదార్థాల నియంత్రణ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా విధంగా పాంప్లెట్స్, పోస్టర్స్, ర్యాలీలు నిర్వహించి జిల్లా ప్రజలందరినీ మత్తుపదార్థాలకు దూరంగా ఉండే విధంగా చైతన్యపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లాలో శ్రామికులు, కార్మికులు ఉండే ప్రదేశాలు, నిర్మానుష ప్రదేశాలు, రైల్వేస్టేషన్‌లలో గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడ మత్తు పదార్థాలు లభించకుండా, సేవించకుండా ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తికొండ ఆర్డీవో నీలపు రామలక్ష్మి, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్, డీఈవో రంగారెడ్డి, డీఎఫ్ఓ పల్లె శివశంకర్‌రెడ్డి, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు బాగుండాలంటే టీడీపీ గెలవాలి

**– టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్**



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రజలు బాగుండాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లో జరిగిన కర్నూలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుం దని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడాలని సూచించారు. పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కర్నూలులో తాను ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకవ స్తానన్నారు. ఒక పరిశ్రమ వచ్చినా ప్రజల జీవితాలు మారుతాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశా లు రావడంతోపాటు ప్రజల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పార్టీ శ్రేణులకు వివరించారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధినేత చంద్రబాబు జైలులో ఉన్నప్పటికీ ప్రజలకు ధైర్యం చెప్పేందుకు ఆయన కుటుంబ సభ్యులు బయటకు వచ్చారన్నారు. కర్నూలులో టీజీ భరత్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ప్రజలకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, నేతలు పోతురాజు రవికుమార్, అబ్బాస్, జహంగీర్ బాష, జేమ్స్, నాగమయ్య, పరమేశ్వరరెడ్డి, తిమ్మోజీ, పామన్న, తిరుపాల్‌బాబు, నాగేంద్ర, సోమిశెట్టినవీన్, కార్పొరేటర్ పరమేష్, గున్నామార్క్, సంజీవలక్ష్మి, చిన్నమ్మ, ఏసు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# వాల్మీకులకు కలమే ఆయుధం..

**– అన్నిరంగాల్లో రాణించాలి – టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ**



వాల్మీకి విగ్రహావిష్కరణలో కృష్ణమ్మ



ఊరేగింపుగా వెళ్తున్న వాల్మీకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహర్షి అడుగు జాడల్లో ప్రతి ఒక వాల్మీకి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ టీడీపీ ఇంచార్జీ, వాల్మీకి ముద్దు బిడ్డ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంబళంలో వాల్మీకి విగ్రహా ఆవిష్కరణలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాల్మీకులంతా ఐక్యంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయంగా, సామాజీకంగా, ఆర్థికంగా వాల్మీకులు ఏదగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా వాల్మీకి మహర్షిలాగే ప్రతి వాల్మీకి కూడ కలమే ఆయుధంగా ముందుకెళ్ళి ఉన్నత చదువులు చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి డాక్టర్ మధుసూదన్, గుమ్మనూరు ఈశ్వర్, మాధవరం రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, కోసిగి ముత్తురెడ్డి, మంత్రాలయం లక్ష్మన్న, జగ్గాపురం ఈరన్న, బసలదొడ్డి లక్ష్మీకాంత్, జెడ్పిటీసీ రాంభీం నాయుడు, మాజీ ఎంపిపి మురళీ, సాధిక్ వలి, పెద్దతుంబళం శీను, నరసప్ప, బాబురావు, నాగేంద్ర, చిరంజీవి, చిన్నతుంబళం గ్రామ వాల్మీకి నాయకులు నరసప్ప, నరసింహులు, హనుమంతు, చిన్న లక్ష్మన్న, మహాదేవ, రామాంజిని, ఎల్లప్ప, కల్లుబావిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బోడబండ ఫారెస్ట్‌లో చిరుత సంచారం



చిరుతదాడిలో చనిపోయిన కుక్క

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బోడబండ అటవీ ప్రాంతంలో గత కొన్నిరోజుల నుంచి చిరుత సంచరిస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. బోడబండ అటవీ ప్రాంత సమీపంలోని రోళ్లపాడు తాండ, రోళ్ళపాడు, కడమకుంట్ల, హుసేనాపురం గ్రామానికి చెందిన ప్రజలు చిరుత సంచరిస్తుండంతో భయపడుతున్నారు. అటవీ ప్రాంతంలో చిరుత ఒక కుక్కను తినిందని ప్రజలు చెబుతున్నారు.ఫారెస్టు అధికారులు వచ్చి చిరుతను అదుపులోకి తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# పెరుగుతున్న వాము ధరలు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వాము ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. శుక్రవారం 13 లాట్ల వాము రైతులు తీసుకవచ్చారు. వాము క్వింటాం రూ.16,24 2లు పలికింది. వాము కనిష్ట ధర రూ.15,180 కాగా మధ్యస్త ధర రూ.15,570 వచ్చింది. అంతేకాక కందులు క్వింటం రూ.8,150లు పలికింది. ఉల్లిగడ్డలు క్వింటం రూ.5,573 ధర వచ్చింది. రాబోయే కాలంలో వ్యవసాయ ఉత్పతుల ధరలు పెరిగే అవకాశం ఉంది. రబీ సీజన్ ప్రారంభం కావడంతో ఆరుగాలం శ్రమించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు గిట్టుబాటు ధర కలుగుతోంది.

# నేడు పాక్షిక చంద్రగ్రహణం

**– సాయంకాలం దేవాలయాలు మూసివేత**

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** పాక్షిక చంద్రగ్రహణం ఉండటంతో శనివారం సాయంకాలం 5.00గంటల నుంచి దేవాలయాలు మూసివేస్తారని నగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు రఘురామశర్మ తెలిపారు. తిరిగి ఆదివారం ఉదయం దేవాలయాలను తెరచి అమ్మవార్లు, స్వామి వార్లకు సంప్రోక్షణ చేసి అర్చకులు పూజలు చేయనున్నారు.

# ఏదో ఒకటి చేయండి సారూ..

**– మా ప్రాణాలు పోయేటట్లున్నాయి – రాత్రైతే భయం..భయం..**

**– పగలైతే ఇండ్లకే పరిమితం – కోసిగిలో విజృంభిస్తున్న చిరుత పులులు**



పొటేలును తిన్న చిరుత పులులు

**కోసిగి,మేజర్‌న్యూస్:** 'సారూ..మా ప్రాణాలుఅరిచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ.. రాత్రైతే భయం.. భయం.. పగలైతే పనులుకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం' అనే విధంగా మా బతుకులు ఉన్నాయి. పులుల బెడద నుండి ఏదో ఒకటి చేయండి సారూ..లేకపోతే మా ప్రాణాలు పోయేటట్లు ఉన్నాయంటూ కోసిగిలో ప్రజలు విలపిస్తున్నారు. దాదాపుగా సంవత్సరాలు గుడుస్తున్నా.. కోసిగిలో చిరుతపులుల సంఖ్య మూడుపూలు, ఆరుకాయలు అనే సామెత విధంగా పులుల సంఖ్య పెరుగుతూనే ఉన్నా.. వాటిని అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. జనసంచారంలోకి పులులు వస్తున్నాయి మహాప్రభో.. వాటిని పట్టుకోవాలని ఫారెస్ట్ అధికారులుకు ఎన్ని విన్నవించినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోయారు. చుట్టపుచూపు వలె ఇలావచ్చి అలా వెళ్ళిపోవడం జరుగుతుందే తప్ప.. వాటిని పట్టుకోవడంలో ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం ఫారెస్టు అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఫారెస్టు అధికారులు వచ్చి సిసికెమెరాలు ఏర్పాటుచేసిన రోజునే దాదాపుగా 30వేల విలువ గల పొటేలును చంపి తినేయడం జరిగింది. ప్రజల ముందే చిరుత సంచారం చేయడంతో భయాందోళనతో పరుగులు తీయడం తప్పా.. ఏమిచేయలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఒకవేళ ప్రజల ప్రాణాలు పోయేంతవరకు చిరుత పులులను పట్టుకునేటట్లు లేదా.. అని గ్రామస్తులు వాపోయారు. కోసిగి కొండ చిరుతపులుల అడ్డాగా మారి ఎక్కడ పడితే అక్కడ బర్రెలను, మేకలను, కోతులను, కుక్కలపై దాడిచేసి చంపేసి తినేయడం జరుగుతుంది. రక్తం రుచి చూసిన జంతువు ఎప్పుడో ఒకప్పుడు చిన్న పిల్లలపైన దాడిచేసే ప్రమాదం ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఏదో ఒకటి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

